## అల్లు అర్జున్ కు బండి సంజయ్ సపోర్ట్

సంధ్య థియేటర్ వ్యవహారంలో రాజకీయ నేతలు కూడా రెండు పక్షాలుగా విడిపోయారు. అధికార కాంగ్రెస్ ఒకవైపు, విపక్షాలు మరోవైపు నిలిచాయి. తాజాగా, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ హీరో అల్లు అర్జున్ కు మద్దతు పలికారు. అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారని బండి సంజయ్ విమర్శించారు.ఇటీవల జరుగుతున్న పరిణామాలను చూస్తే... రేవంత్ రెడ్డి తెలుగు సినీ పరిశ్రమపై పగబట్టినట్టుగా ఉందని అన్నారు.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

## ఆ ఘటనకు అల్లు అర్జున్ కారణం కాదు

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు అల్లు అర్జున్ కారణం కాదని ఏపీ బీజేపీ చీఫ్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అభిప్రాయపడ్డారు. ఆ సినిమాలో హీరో కాబట్టి అల్లు అర్జున్ పుష్ప-2 ప్రదర్శిస్తున్న థియేటర్ వద్దకు వచ్చాడని అన్నారు. ఆ తొక్కిసలాట ఘటన ఆయన ప్రేరేపించింది కాదని పేర్కొన్నారు.

సూర్యాపేట | సోమవారం | 23-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 313 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## అల్లు అర్జున్ ఇంటిపై విద్యార్థుల దాడి

- రాళ్లు, టమాటాలు విసిరిన ఓయూ విద్యార్థి జేఏసీ నేతలు
- ఇంత దారుణమా అంటూ విష్ణువర్ధన్ రెడ్డి ట్వీట్- సిగ్గుపడాలంటూ వ్యాఖ్యలు
- ఒక్కసారిగా దూసుకువచ్చిన ఓయూ విద్యార్థి జేఏసీ నేతలు

హైదరాబాద్,డిసెంబర్22,(నిజం చెపుతాం) హైదరాబాదులో నేడు అల్లు అర్జున్ నివాసాన్ని విద్యార్థి సంఘాలు ముట్టడించడం తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియోను ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఒక్కసారిగా దూసుకువచ్చిన ఓయూ విద్యార్థి జేఏసీ నేతలు అల్లు అర్జున్ ఇంటి గోడ ఎక్కి రాళ్లు విసిరారు. నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ గేటు ముందు బైఠాయించారు. బాలుడు శ్రీతేజ్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ వారు డిమాండ్ చేస్తూ అల్లు అర్జున్ ఇంటిని ముట్టడించేందుకు యత్నించారు. దీనిపై విష్ణువర్ధన్ రెడ్డి స్పందించారు. తెలంగాణలో దారుణమైన దృశ్యాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దక్షిణ భారతదేశంలోనే అత్యధిక పన్ను చెల్లింపుదారుడైన అల్లు అర్జున్ ను టార్గెట్ చేసిందని ఆరోపించారు. ఒక జాతీయ స్థాయి హీరోకు వ్యతిరేకంగా రాళ్లు విసరడం, వేధింపులకు పాల్పడడం చూస్తుంటే, ప్రముఖ వ్యక్తుల పట్ల ఎలా వ్యవహరిస్తున్నారో అర్థమవుతోంది అని విష్ణువర్ధన్ రెడ్డి విమర్శించారు. ఈ ఘటన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని, సిగ్గుపడాల్సిన విషయం అని తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## అల్లు అర్జున్ నివాసంపై
# దాడిని ఖండిస్తున్నాం

### శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు ఆదేశాలు

- సినీ ప్రముఖుల ఇళ్లపై దాడి ఘటనను ఖండిస్తున్నానంటూ రేవంత్ రెడ్డి
- స్టార్ హీరో అల్లు అర్జున్ నివాసంపై దాడి
- ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని హెచ్చరిక
- సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్,డిసెంబర్22,(నిజం చెపుతాం) హైదరాబాదులో టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ నివాసంపై దాడి జరగడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. సినీ ప్రముఖుల ఇళ్లపై దాడి ఘటనను ఖండిస్తున్నట్టు తెలిపారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిందిగా రాష్ట్ర డీజీపీ, నగర పోలీస్ కమిషనర్ ను ఆదేశిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని హెచ్చరించారు. సంధ్య థియేటర్ ఘటనలో సంబంధం లేని పోలీసు సిబ్బంది స్పందించకుండా ఉన్నతాధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు.

## సైబర్ మోసాల్లో చిక్కుకోవడానికి అవగాహనా లోపమే కారణం

- డిజిటల్ అరెస్టులపై సజ్జనార్ ట్వీట్



హైదరాబాద్,డిసెంబర్22,(నిజం చెపుతాం) సైబర్ మోసాల్లో చిక్కుకోవడానికి అవగాహనా లోపమే ప్రధాన కారణమని ఆర్టీసీ ఎండీ, ఐపీఎస్ ఆఫీసర్ సజ్జనార్ చెప్పారు. ఇటీవలి కాలంలో పెరుగుతున్న డిజిటల్ అరెస్ట్ కేసులపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ట్వీట్ చేశారు. "నేరం ఏదైనా సరే 'డిజిటల్ అరెస్ట్' అనేదే ఉండదు. దర్యాప్తు అధికారులు నేరుగా వచ్చి నేరస్తులను అరెస్ట్ చేస్తారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఎవరైనా బెదిరిస్తే అది మోసం అని గుర్తించండి. సైబర్ మోసాల్లో చిక్కుకోవడానికి కారణం అవగాహనా లోపమే. మన దేశంలోని ఏ దర్యాప్తు సంస్థ కూడా ప్రజల వ్యక్తిగత వివరాలను ఫోన్ ద్వారా అడగదు. లా ఎన్ ఫోర్స్ మెంట్ ఏజెన్సీలు ఫోన్ లేదా ఆన్ లైన్ ద్వారా బెదిరింపులకు పాల్పడవు. ఎవరైనా బెదిరిస్తే వారు నకిలీలని అర్థం. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఫోన్ కాల్ వస్తే భయపడకుండా మీ సమీపంలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయండి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కు కాల్ చేసి సమాచారం అందించండి" అంటూ సజ్జనార్ ప్రజలకు సూచించారు.



## అల్లు అర్జున్ నివాసంపై దాడి వెనకున్నది కాంగ్రెస్ పార్టీయేనా?

### - కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి ఇదే నిదర్శనమన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్22,(నిజం చెపుతాం) హైదరాబాదులో అల్లు అర్జున్ నివాసంపై విద్యార్థి సంఘాల నేతలు రాళ్ల దాడికి పాల్పడడం పట్ల కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి స్పందించారు. అల్లు అర్జున్ నివాసంపై రాళ్ల దాడి ఘటన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో శాంతిభద్రతలు దిగ్భ్రాంతికర రీతిలో క్షీణించాయన్న వాస్తవాన్ని ఎత్తిచూపుతోందని పేర్కొన్నారు. పౌరుల భద్రతకు భరోసా ఇవ్వడంలోనూ, వారికి రక్షణ కల్పించడంలోనూ పాలకుల అసమర్థత ప్రతిఫలిస్తోందని విమర్శించారు. నటులను, చిత్రపరిశ్రమను టార్గెట్ చేయడం అనేది తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కనిపిస్తున్న ప్రమాదకర ధోరణి అని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.



## ఇది చూసిన తర్వాతైనా మీకు అర్థం కావడం లేదా

- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై సీపీ ప్రెస్ మీట్
- అల్లు అర్జున్ ఫ్యాన్స్ కు అభివాదం చేస్తూ వెళుతున్న వీడియో విడుదల

హైదరాబాద్,డిసెంబర్22,(నిజం చెపుతాం) సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ స్పందించారు. అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్లు దరఖాస్తు చేస్తే తాము తిరస్కరించామని చెప్పారు. అయితే, అనుమతి లేదన్న విషయాన్ని థియేటర్ వాళ్లు అల్లు అర్జున్ కు చెప్పారో, లేదో తెలియదని అన్నారు. ఈ సందర్భంగా... అల్లు అర్జున్ పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా ప్రజలకు వాహనం పైనుంచి అభివాదం చేస్తూ ముందుకు సాగుతున్న వీడియోను కూడా సీపీ విడుదల చేశారు. ఇది చూసిన తర్వాతైనా మీకు అర్థం కావడంలేదా? అని వ్యాఖ్యానించారు.సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, ఈ కేసులో న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకు వెళతామని చెప్పారు. తొక్కిసలాట వేళ... థియేటర్ లో ఉన్న అల్లు అర్జున్ వద్దకు వెళ్లేందుకు పోలీసులు తీవ్రంగా కష్టపడాల్సి వచ్చిందని తెలిపారు.

## టీడీపీ కార్యకర్తగా కుప్పం వచ్చా..

- కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్న నారా భువనేశ్వరి



కుప్పం,,డిసెంబర్22,(నిజం చెపుతాం) నారా భువనేశ్వరి అన్నారు. ఐదేళ్ల రాక్షస పాలనలో అన్ని వర్గాల ప్రజలూ ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి గెలవడంతో రాక్షస పాలనకు అడ్డుకట్ట పడిందని అన్నారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో 4వ రోజున రామకుప్పం మండలంలోని చల్దిగానిపల్లిలో మహిళలతో నిర్వహించిన ముఖాముఖిలో భువనేశ్వరి పాల్గొన్నారు.



## ప్రకాశం జిల్లాలో మళ్లీ స్వల్ప భూకంపం

ప్రకాశం,డిసెంబర్22,(నిజం చెపుతాం) నిన్న (శనివారం) ప్రకాశం జిల్లాలోని ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లోని పలు గ్రామాల్లో స్వల్ప భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. ఇవాళ (ఆదివారం) కూడా ముండ్లమూరు మండలంలో ఒక సెకను పాటు భూమి కంపించింది. మండల కేంద్రం ముండ్లమూరుతో పాటు సింగన్నపాలెం, మారెళ్ల గ్రామాలలో ప్రకంపనలు నమోదయాయి.వరుసగా రెండవ రోజు కూడా భూప్రకంపనలు నమోదవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కాగా, ఈ మధ్య తెలుగు రాష్ట్రాల్లో వరుసగా నమోదవుతున్న స్వల్ప భూప్రకంపనలు భయపెడుతున్నాయి.

## ముఖ్యమంత్రికి అల్లు అర్జున్ వెంటనే క్షమాపణ చెప్పాలి

### రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు ఎదురుదాడిగా మాట్లాడడం సరికాదని స్పష్టీకరణ : మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,డిసెంబర్22,(నిజం చెపుతాం) టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ నిన్న ప్రెస్ మీట్ లో చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై ఎదురుదాడిగా మాట్లాడడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రికి అల్లు అర్జున్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తన ఇమేజ్ ను దెబ్బతీశారని అల్లు అర్జున్ మాట్లాడుతున్నారని... బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు తన లీగల్ టీమ్ ఒప్పుకోవడం లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కోమటిరెడ్డి విమర్శించారు. తెలంగాణలో ఇకపై బెనిఫిట్ షోలు ఉండవని మంత్రి స్పష్టం చేశారు.






# కాంట్రాక్టర్ల బిల్లులు కాదు, విద్యార్థుల ఫీజులు ముందు బీసీ విద్యార్థి సంఘం హెచ్చరిక

## -జనవరి 8న బీసీ సమర శంఖారావం

మిర్యాలగూడ డిసెంబర్ 22 (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా ఉన్నత విద్యనభ్యసిస్తున్న పేద బడుగు వర్గాల విద్యార్థులకు ఫీజుల రీయంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే జనవరి 8న బీసీ సమర శంఖారావం చేపట్టి రాష్ట్ర సచివాలయాన్ని దిగ్బందిస్తామని హెచ్చరించారు.విద్యార్థుల ఇబ్బందులు:ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఇతర వృత్తివిద్య కోర్సులు చదువుతున్న దాదాపు 12 లక్షల మంది విద్యార్థులు ఫీజుల రీయంబర్స్మెంట్ బకాయిల కారణంగా పరీక్షలు రాయలేకపోతున్నారని, కోర్సు పూర్తయ్యాక ఒరిజినల్ సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారని జాజుల లింగంగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేయడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.ప్రభుత్వంపై విమర్శ:"బడా కాంట్రాక్టర్ల బిల్లులు ఆపి ముందుగా పేద విద్యార్థుల ఫీజులను విడుదల చేయాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల మీద చేసిన అన్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పునరావృతం చేయకూడదు," అని లింగంగౌడ్ అన్నారు.పోస్టర్ ఆవిష్కరణ:జనవరి 8న జరగబోయే బీసీ సమర శంఖారావం గోడపత్రికలను జాజుల లింగంగౌడ్ బీసీ విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాలకూర కిరణ్, సూర్య తేజ, సాయి ముదిరాజ్, చింతకింది స్వామి, అర్జున్, సాయి గౌడ్, భరత్, నగేష్, మధు తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వానికి సూచన:విద్యార్థుల సమస్యలను తొందరగా పరిష్కరించకుంటే, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జాజుల లింగంగౌడ్ స్పష్టం చేశారు. "ఫీజుల రీయంబర్స్మెంట్ విషయంలో ప్రభుత్వం చొరవ



తీసుకోవాలి, లేకపోతే విద్యార్థుల ఆగ్రహం మరింత పెరుగుతుంది," అని హెచ్చరించారు.

# డిఎంఎఫ్ నిధులతో సిసి రోడ్లు





సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 22, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గంగపుత్ర కాలనీ అంబేద్కర్ కాలనీలలో డిఎంఎఫ్ నిధులతో సిసి రోడ్లను ప్రారంభించిన మాజీ ఎంపీపీ శ్రీమతి గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి రెడ్డి.మునుగోడు నియోజకవర్గం లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ప్రజా పాలనలో ప్రజలకు అనుగుణంగా అనేక సామాజిక సంక్షేమ పథకాలు అందించుటకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తున్నదని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు.ఇందిరమ్మ ఇండ్లు రుణమాఫీ ఉచిత విద్యుత్ మహాలక్ష్మి పథకం ఇలాంటి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే విధంగా కాంగ్రెస్ పార్టీ పాలన సాగుతున్నదని చెప్పారు.ఎమ్మెల్యే సహకారంతో సాగు జలాలు విద్యుత్ రోడ్లు విద్య ఆరోగ్యం అందించే విధంగా కృషి జరుగుతున్నదని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కారంటోతు శ్రీనివాస్ నాయక్,డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,మండల నాయకులు ఉప్పల లింగస్వామి. మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,ఉపరాబోయిన యాదయ్య,బొమ్మరపోయిన రవికుమార్,రాచకొండ రమేష్ బాబు,అందె యాదయ్య,చిలువేరు అంజయ్య,గునిగంటి రాజు,యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఉప్పల నాగరాజు,ఇటికల రామకృష్ణ,రాస మల్ల గాలయ్య,గంగన్న బోయిన వెంకయ్య,రాసమల్ల వెంకటయ్య, పత్రికా విలేఖరి సింగం కృష్ణ,అబ్బనగోని వంశీ యాదవ్,తదితరులు పాల్గొ నారు.

# గోపిశెట్టి దీపక్ నాయుడుకి బంగారు పతకం...

మిర్యాలగూడ డిసెంబర్ 22 (నిజం న్యూస్)స్థానిక హనుమాన్ పేట 22వ వార్డుకు చెందిన గోపిశెట్టి దీపక్ నాయుడు, హైదరాబాదు గాడియన్ స్కూల్ నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-11 ఓపెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌లో నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు ప్రతిష్టాత్మకమైన గౌరవాన్ని తీసుకొచ్చాడు. డబుల్స్ విభాగంలో దీపక్ నాయుడు, ఏ రామ్ చరణ్ జోడీగా బంగారు పతకాన్ని గెలుచుకోగా, సింగిల్స్ విభాగంలో రజత పతకాన్ని సాధించాడు.ఈ పథకాలను ప్రఖ్యాత ఇండియన్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి ప్రియాషు రాజానల్ చేతుల మీదుగా అందజేయడం విశేషం. దీపక్ నాయుడు శిక్షణకు తన మార్గదర్శకుడు రామకృష్ణ గారి అహర్నిశ కృషి కీలకమైందని, క్రీడలలో తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిదని హనుమాన్ పేట ప్రజలు కొనియాడారు.దీపక్ తల్లిదండ్రులు గోపిశెట్టి సతీష్, నర్మద దంపతులు



ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, వారి కుమారుడిని దేశ స్థాయిలో మెరుగైన బ్యాడ్మింటన్ క్రీడాకారుడిగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో వెన్నుదన్నుగా నిలిచారు. దీపక్ క్రీడల పట్ల అభిరుచి, చదువుపట్ల శ్రద్ధతో స్ఫూర్తిదాయకంగా ముందుకు సాగుతున్నాడు.ఈ సందర్భంగా దీపక్ నాయుడు, ఆయన కోచ్ రామకృష్ణ గారిని హనుమాన్ పేట 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మరియు గ్రామీణ వైద్యుడు పగిడిమర్రి గోవర్ధన చారి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్రీడాభిమానులు, ప్రజలు, నేతలు భారీగా పాల్గొని, దీపక్ భవిష్యత్తు విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు.మిర్యాలగూడ తరఫున దీపక్ నాయుడు వంటి యువ క్రీడాకారులు దేశ స్థాయిలో ప్రతిష్టాత్మక విజయాలు సాధించాలని ఆశిస్తున్నాం.

# అండర్-19 చెస్ టోర్నమెంట్



## -పిల్లల మేధస్సు అభివృద్ధికి చెస్ క్రీడలు అవసరం అన్న బిఎల్ఆర్

మిర్యాలగూడ డిసెంబర్ 22 (నిజం న్యూస్)మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెం ఐఎంఏ కార్యాలయంలో డైమండ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 ఉమ్మడి నల్గొండ జిల్లా చెస్ టోర్నమెంట్‌ను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులతో కలిసి చెస్ ఆడారు.తదనంతరం మాట్లాడుతూ, పిల్లలు చెస్ ఆడటం వల్ల మేధస్సు మెరుగుపడటంతో పాటు మానసికంగా బలంగా తయారవుతారని తెలిపారు. చదరంగం ఆట ద్వారా పిల్లలు జీవితంలో వచ్చే ఆటుపోట్లను ఎదుర్కొనే ప్రణాళికలను రూపొందించే సామర్థ్యాన్ని పెంపొందించుకుంటారని పేర్కొన్నారు.ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'సీఎం కప్ క్రీడోత్సవాలు' నిర్వహిస్తున్నారని వివరించారు. పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించి, నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణపై టిడిపి రాజకీయం తగునా

మిర్యాలగూడ డిసెంబర్ 22 (నిజం న్యూస్) ఆంధ్రప్రదేశ్ లోని నూజివీడులో ప్రముఖ బీసీ నాయకులు సర్దార్ గౌత్ లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆదే కులానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు మాజీ మంత్రి జోగి రమేష్ పాల్గొన్నాడని మంత్రి కొల్లు పార్థ సారథి మరియు సాక్షాత్ అయన మనమరాలు టిడిపి ఎంఎల్ఏ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేసి ఆమెతో క్షమాపణలు చెప్పించడం సిగ్గు చేటని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ఆగ్రహం వ్యక్తం చేశారు.మీరేమే పార్టీలకు, కులాలకు అతీతంగా వన భోజనాల దగ్గర, బారసాల దగ్గర, పెళ్ళిల్ల దగ్గర కలుసుకోని అందరూ ఒకటి కావచ్చు. కానీ బీసీలు అందులో ఒకే కులానికి చెందిన వ్యక్తికి సంభందించిన విగ్రహవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడాన్ని ఓర్వలేక పోవడం సిగ్గుచేటైన విషయమని అన్నారు. ఈ



కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ యాదవ్, పాలకూరి కిరణ్,చందు, అనంతుల సాయి

# హాస్టల్ వసతులు, భోజనం తనిఖీ...

-సంతృప్తిని వ్యక్తం చేసిన బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత

మిర్యాలగూడ డిసెంబర్ 22(నిజం న్యూస్)ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోన నాగార్జున నగర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల్ బాలుర హాస్టల్ లో, వసతుల గురించి మరియు భోజనం గురించి తనిఖీ చేసిన బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత, విద్యార్థుల సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులు, హాస్టల్ లో సరిపడా భోజనం అందిస్తున్నట్లు మరియు మెనూ ప్రకారం టిఫిన్ భోజనం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా, స్వయంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసిన బంటు కవిత, హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం, అదనపు తరగతులు కూడా నిర్వహించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, కిరణ్, రాజన్న, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.గురుకుల్ సిబ్బంది సంజీవ్ కుమార్, అనూష, కొండేటి మధు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఏది?



## -బీసీ రిజర్వేషన్లు 42 శాతం కి పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

## -బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ డిసెంబర్ 22 (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం బిసి రిజర్వేషన్లు 42 శాతానికి పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా బీసీలు రాజకీయంగా ఎదగాలి అని ఆనాడు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నేటికీ బీసీ రిజర్వేషన్లపై పూర్తిస్థాయిలో స్పష్టత ఇవ్వకపోవడం వలన గ్రామపంచాయతీలో ,వార్డ్ ఎన్నికలలో పోటీ చేయాలి అనుకుంటున్న బీసీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున బీసీ ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నది బీసీలే బీసీలు ఓట్లు వేస్తేనే ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి వచ్చేది ఎన్నికల ముందు ఒకలా అధికారం వచ్చాక మరోలా ప్రభుత్వాలు ఉంటూ బీసీలను మోసం చేస్తున్నాయి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇచ్చిన మాట ప్రకారం బిసి రిజర్వేషన్లు 42 శాతం. కి పెంచకపోతే రాష్ట్రవ్యాప్తంగా మా ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే కార్యాలయాలు ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో.. ఎర్రబెల్లి గంగాధర్, గోవాడ కిరణ్, అనిల్, సైదులు, రమేష్, ఉపేందర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# మహేష్ కుమార్ గౌడ్ కు పాలాభిషేకం

మిర్యాలగూడ డిసెంబర్ 22(నిజం న్యూస్ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల మిర్యాలగూడ నియోజకవర్గం కళాకారుల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద ఆదివారం మిర్యాలగూడ నియోజకవర్గం తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఉద్యమ ని నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర నాయకులు రామ కమల్ హాసన్ పాల్గొని మాట్లాడుతూ... ప్రత్యేకతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన నిజమైన కవులను కళాకారులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించి కళాకారులకు ఊపిరి పోస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమ కళాకారులు అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పొందుపరిచి దానికి అనుగుణంగా శీతాకాల సమావేశాల్లో శాసనమండలిలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కొరకు గోసి గొంగడి ధరించి కాలు గజ్జల సవ్వడి తో గళాలు విప్పి పాటలు పాడిన నిజమైన కళాకారులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షించ దగ్గ విషయం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించడం ప్రస్తావించడం పట్ల ఉద్యమ నిరుద్యోగ కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్న కారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు.. సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెలక్క ల చిత్రపటాలకు పాలాభిషేకం చేయటం జరిగింది ఈ



కార్యక్రమంలో తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు అమరారపు తిరుమలేష్ ఉద్యమనిరుద్యోగ కళాకారుల సంఘం నాయకులు కందుకూరి సుదర్శన్ రెమడాల శ్రీనివాస్ ఆదిమల్ల ఎల్లయ్య శిరసవాడ సత్యనారాయణ నకిరికంటి వేణు వలపుదాసు మధు పగడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి

## - కొల్లూరి ఆంజనేయులు

## - సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్

మోటకొండూరు: డిసెంబర్ 22(నిజం చెపుతాం) మోటకొండూరు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల జనరల్ బాడీ సమావేశం బోగారం వీర స్వామి,బొట్ల గణేష్, అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొల్లూరి ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ...జీవో నెంబర్ 51ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కేటగిరీల వారీగా వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా కార్మికుల బకాయి వేతనాల కోసం ప్రభుత్వం బడ్జెట్ కేటాయించినప్పటికీ గ్రామ పంచాయతీలలో కార్మికులకు అందలేదని ఆరు ఏడు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను అందించాలని వేతనాలు సరైన సమయంలో అందక కుటుంబాల పోషణ భారమై అప్పులు చేసి బ్రతకాల్సిన పరిస్థితి వస్తుందని బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే కార్మికుల సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో కనీస వేతనం మీద తీర్మానం చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ శాఖ మంత్రి ధనసరి సీతక్క ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు.అనంతరం నూతన కమిటీ 23 మందితో ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షుడిగా ఆడేపు ఇస్తారి,అధ్యక్షుడిగా గోసంగి పరమేశ్వర్ ఉపాధ్యక్షుడిగా మారబోయిన అశోక్, కాసగళ్ల రవి ప్రధాన కార్యదర్శి బోగారం వీరస్వామి,సహాయక కార్యదర్శిగా గంధవల్ల నరసింహ,పల్లె మనమ్మ, కోశాధికారి బొట్ల గణేష్, కందుల సుదర్శన్,కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బొట్ల అరుణ,గిరిబోయిన పెద్దలు అంజయ్య, సర్వయ్య,యాదయ్య, కిష్టయ్య,శంకరయ్య, లక్ష్మీ నరసయ్య, తిరుమలమ్మ,విట్టల్ సైదా తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా జాతికి క్షమాపణ చెప్పాలి

## -ప్రపంచ దేశాలు గర్వించదగ్గ వ్యక్తి అంబేద్కర్

## -అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా రేపు మంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ

## -డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్




మిర్యాలగూడ డిసెంబర్ 22 (నిజం న్యూస్ )నల్లగొండ: పార్లమెంట్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే జాతికి క్షమాపణ చెప్పాలని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండలోని మంతి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఎన్నో ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకున్నాయని అన్నారు, రాజ్యాంగాన్ని రాసినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి అని పేర్కొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు ఘన సన్మానం




మిర్యాలగూడ డిసెంబర్ 22 (నిజం న్యూస్) హైదరాబాద్: ఈరోజు హయత్ నగర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి గణిత ప్రతిభ పరీక్ష 2024లో, ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ గి. రమేష్ బాబు, ఎమ్మెల్సీ కూర రఘోత్తమ రెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామి రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణకాంత్ నాయక్ గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేందుకు, పాఠశాల అభివృద్ధి కోసం సహకరించడం ద్వారా మాత్రమే తమ వృత్తిధర్మం నెరవేరుతుందని, విధి నిర్వహణకు మించి దేశ సేవలు అవసరం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీ.ఎం.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, నల్గొండ జిల్లా అధ్యక్షులు అద్దంకి సునీల్, కొరివి కృష్ణ, శ్రీశైలం, శ్రీపతి రావు, అమరేందర్, నాగరాజు, బాలాజీ తదితరులు పాల్గొని అభినందించారు.

# సిఎం చీఫ్ పిఆర్ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి గృహంలో వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ...

తుర్కపల్లి ,డిసెంబర్ 22(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చీఫ్ పిఆర్ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి గృహంలో డాక్టర్ పి ఎం మనోజ్ తంత్రి, పెండెం శ్రీనివాస్ గురు స్వాముల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, సుదర్శన హోమం ,శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజ, కలశపూజ, అమ్మవారి పూజ, అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు, ఆభరణాల ఊరేగింపు ,నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో తుర్కపల్లి ప్రాంతమంతా మారుమోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వాములకు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో తెలంగాణ వాగ్నేయకారుడు, ప్రముఖ కవి అందెశ్రీ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గురు స్వాములు పత్తిపాటి హనుమంతరావు, పత్తిపాటి రామారావు, బొట్టు గురుస్వామి, తిప్పారం నాగ,పత్తిపాటి ఆనంద్,పత్తిపాటి సునీల్,బోడ నవీన్,తిప్పారం బహ్మచారి,పుట్ట ఆంజనేయులు, కట్కూరి రాజు,మడిగే వెంకట్ స్వామీ, ఉప్పు పెద్ది రాజు, బోల్లారం రవి, పల్లే నరేష్, శాగర్ల పరమేష్, కురెళ్ల



సందీప్,పాముల బాలకృష్ణ,వంగాల ఉదయ్, సుంకి శివ, కొడపక నర్సింహ,లింగాల నరసింహ, రసాల ఐలేష్, బండారి కనకరాజు, వేముల మల్లేష్,ఆదిములం రాజేష్, రసాల ఐలేశ్, తునికీ సాయి



కిరణ్,కార్తిక్, యాదగిరిగుట్ట గురుస్వాములు నాగరాజు, నవీన్, భాస్కర్ ,జేపీ రెడ్డి, రాంరెడ్డి ,ఉదయ్, వెంకటేష్, శ్రీనాథ్, ధారా నవీన్, భజన బృందం జగదీష్ ,సందీప్, సిద్దు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు అందుకున్న జూకంటి ప్రవీణ్ కుమార్

## - అవార్డుతో నాలో బాధ్యత పెంచింది బీసీ నేత

రాజపేట,డిసెంబర్ 22(నిజంచెపుతాం)తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జీసిఏస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ సోషల్ సర్వీసెస్ అండ్ లీడర్షిప్ జాతీయ అవార్డు-2024 ను ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో టీజేఎస్ అధినేత ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పీడిత తాడిత వర్గాల ఉన్నతి కోసం విశేష సేవలందించినందుకు జాతీయస్థాయి అవార్డు రావడం సంతోషించదగ్గ పరిణామం అన్నారు. ఈ అవార్డు నాకు సమాజంలో మరింత బాధ్యత పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీమంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి,తెలంగాణరాష్ట్ర ఫిలిం ఛాంబర్ చైర్మన్ రామకృష్ణ గౌడ్,జీసిఏస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్, ప్రముఖదీక్షితులు దైవజ్ఞ శర్మ శర్మ తదితరులు పాల్గొన్నారు




# జర్నలిస్టు సురేష్ రెడ్డి గారికి సిపిఐ సంతాపం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 22(నిజం చెపుతాం)భువనగిరి పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ దిన పత్రికలలో విలేకరిగా పని చేశాడు జర్నలిజంలో 20 సంవత్సరాలుగా వారి విధులు నిర్వహించారు. జిల్లాలో పట్టణంలో ప్రజా సమస్యలు తీసుకొని మంచి వార్తలు రాసి ప్రజలను చైతన్య పరిచినాడని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.ఆదివారం రోజు వారి ఇంటి దగ్గర పార్థివదేహానికి పూలమాలలు వేసి నాడు వీరితోపాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్,బండి జంగమ్మ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# ఎమ్మెల్సీ కోదండరాం చేతుల మీదుగా జాతీయ అవార్డు అందుకున్న జర్నలిస్ట్ మహమ్మద్ యూసుఫ్



రాజాపేట, డిసెంబర్22 (నిజంచెపుతాం) నవ సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ తనదైన శైలిలో వార్త కథనాలు రాస్తు జర్నలిస్టుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తూ, ఎటువంటి లాభాపేక్ష ఆశించకుండా సామాన్య జర్నలిస్టు లాగా యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా రంగంలో ఉత్తమ పాత్రికేయుడుగా సేవలందించినందు గాను ఏబీ న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా స్టాపర్, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ యూసుఫ్ ను ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డే పునస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్,శ్రీ ప్రగతి ఫౌండేషన్,ఆధ్వర్యంలో 2024 నవంబర్16 ఇంటర్నేషనల్ ప్రెస్ డే ఉత్తమ జర్నలిస్టు నేషనల్ అవార్డును ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఈ సూపు మాట్లాడుతూ జర్నలిస్టుల ప్రతిభను గుర్తించి అవార్డు వదిలేసిన వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి,తెలంగాణ ఫిలిం ఛాంబర్ అసోసియేషన్ అధ్యక్షుడు పితాని రామకృష్ణ, దైవాజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# బి ఎస్ పి పార్టీ ఆధ్వర్యంలో కాటపల్లి రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని ధర్నా




మోటకొండూరు: డిసెంబర్ 22(నిజం చెపుతాం) మోటకొండూరు మండల పరిధిలోని కాటపల్లి బి ఎస్ పి పార్టీ ఆధ్వర్యంలో కాటపల్లి నుండి మోత్కూరు వెళ్లే రోడ్డు మరమ్మతు సంభందించిన పనులు వెంటనే చేపట్టాలని బి ఎస్ పి పార్టీ భువనగిరి జిల్లా ఇంచార్జి ఆధ్వర్యంలో మోత్కూరు హైవే కాటేపల్లి గ్రామ శివారులో బ్రిడ్జి నిర్మాణ అనంతరం రోడ్డు పనులు పూర్తి చేయాలని ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... బిఆర్ఎస్ ప్రభుత్వం వెంట పడితే 10 సంవత్సరాలు పట్టింది ఇంత వరకు పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం అయింది.ఈ ప్రభుత్వం వైఖరి కూడా అలానే ఉంది.కనుక మొండి వైఖరి విడనాడి రోడ్డు పనులు పూర్తి చేయాలని అలాగే కాంట్రాక్టర్లకు రావాల్సిన బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది. పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేదు దున్నపోతు మీద వాన పడినట్టు ఉందని విమర్శించారు. వెంటనే పనులు పూర్తి చేయకపోతే తగిన కార్యాచరణ చేపడుతామని హెచ్చరించారు. నాంచారి పేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శంఖుస్థాపన చేసి సంవత్సరం అయింది, కానీ తట్టెడు మట్టి తీయలేదు వెంటనే పనులు ప్రారంభించాలని అలాగే కాల్వపల్లి కొండాపురం గ్రామం మధ్యలో బ్రిడ్జిని నిర్మించాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఇలానే ప్రభుత్వ వైఖరి ఈ ప్రభుత్వానికి కూడా గత ప్రభుత్వం గతే శంకరగిరి మాన్యాలే అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కార్యదర్శి ఆడెపు ఉపేందర్, కాటపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు ప్రవీన్, ప్రసాద్,శివ,దుర్గ ప్రసాద్,మహేష్,మణి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేసిన మునుగోడు మండల మాల మహానాడు నాయకులు...

మునుగోడు డిసెంబర్ 22 (ఉన్న నిజం న్యూస్): మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ.పీవీ రావు గారి 19వ వర్ధంతి సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పార్లమెంటులో అంబేద్కర్ గారిపై అవమానకరమైన మాటలు మాట్లాడుతూ ,మను ధర్మాన్ని ముందువేసి భారతదేశ ప్రజలను అంబేద్కర్ వాదులను, భారత రాజ్యంగాన్ని అవమానపరుస్తూ మాట్లాడిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేసిన మునుగోడు మండల మాల మహానాడు నాయకులుఅంబేద్కర్ గారిపై చేసిన తన వాక్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని, అమిత్ షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని,



బేశరతుగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారులేనిచో రాబోయే రోజుల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జాతీయ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు గారు,జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బోగరి విజయకుమార్ ,మండల అధ్యక్షులు చలిచీమల యాదగిరి, బేరి రవీందర్, ఈద శరత్ బాబు, బెల్లం బాలశివరాజు, పెరుమళ్ళ ప్రమోద్, జంగిలి నాగరాజు, రెడ్డిమల్ల యాదగిరి, రెడ్డిమల్ల వెంకట్, పెరుమాండ్ల ప్రణయ్, పెరుమాండ్ల రామలింగయ్య, చింతపల్లి రామ లింగయ్య, చింతపల్లి అనిల్, ఈద లింగస్వామి, ముచ్చపోతుల భరత్, బెల్లం ప్రసాద్, నీరుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# మహనీయుల స్ఫూర్తితో అవార్డులు, పదవులకు వన్నె తీసుకురావాలి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 22(నిజం చెపుతాం)ఆత్మీయ సన్మానోత్సవంలో ప్రజా సంఘాల నాయకులు మహనీయుల స్ఫూర్తితో అవార్డులు,పదవులకు వన్నె తీసుకురావాలని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఇటీవల ఢిల్లీలో హ్యూమన్ రైట్స్ డిఫెండర్ జాతీయ అవార్డు పొందిన సురుపంగ శివలింగం, భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ కనుకుంట్ల శ్రీ రేఖ బాబురావు,పచ్చలకట్ల సోమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు లకు ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ పదవులు, అవార్డులు సమాజానికి, జాతీకి చేస్తున్న సేవకు గుర్తింపుగా వస్తాయని, అయితే అవి బాధ్యతల్ని మరింతగా పెంచుతాయని అన్నారు.మానవ హక్కుల పరిరక్షణకు,దళిత, గిరిజన సంక్షేమం మరియు రక్షణ చట్టాల పట్ల నిరంతర కార్యక్రమాలు నిర్వహించడం, జాతిని చైతన్య పరచేలాగా పనిచేయడం గొప్ప అవకాశమని అన్నారు. దళిత,గిరిజనులకు రాజ్యాంగ బద్దంగా వచ్చిన రిజర్వేషన్ విధానం వల్ల కొన్ని పదవులు వస్తాయని అయితే జనరల్ స్థానాల్లో కూడా పదవులు వచ్చేలాగా ఉన్నత



స్థాయికి ఎదగాలని, దళిత గిరిజన ప్రజా ప్రతినిధులు తమ పదవులకు వన్నె తీసుకురావలని, భవిష్యత్ తరాలకు ఆదర్శ%శీ%గా ఉండాలని అన్నారు.జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్,జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమానికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ అధ్యక్షత వహించగా,పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ బానోతు భాస్కర్ నాయక్ సమన్వయం చేయగా దళిత ఐక్య వేదిక చైర్మన్ బట్టు రామచంద్రయ్య మాజీ మార్కెట్ చైర్మన్ పొత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,కర్తల శ్రీనివాస్ 26వ వార్డ్ కౌన్సిలర్ ఈరపక నర్సింహవీరు మాట్లాడారు...ఈ కార్యక్రమంలో దర్గాయి హరిప్రసాద్,బర్రె సుదర్శన్,దుబ్బ రామకృష్ణ,దొడ్డి యాదగిరి బొట్ల నాగమణి రమేష్,రాజు నాయక్ నాగరం శంకర్,బొడ్డు కృష్ణ,పొలిశెట్టి అనిల్ కుమార్,కొల్లూరి హరీష్, దర్గాయి గణేష్,శ్రీధర్, డాకురి ప్రకాష్,గందమల్ల రాజు,దరవత్ రాజు నాయక్,సురుపంగా చందు,సైదులు,అందే సాయి,నల్గొండ ప్రభాకర్, నరేష్,బట్టు సందీప్,కొండమడుగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో సంచార జాతకుల బిల్లును ప్రవేశపెట్టాలి

## - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 22(నిజం చెవ్పుతాం)శీతాకాలం సమావేశంలో జరుగుతున్న అసెంబ్లీలో సంచార జాతకుల బిల్లులు ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... అత్యంత వెనుకబడిన తరగతులకు ప్రత్యేక కులాల కేటగిరీగా పరిగణనలోకి తీసుకొని ప్రత్యేక కమిషన్ వేసి ప్రత్యేక రిజర్వేషన్ ప్రత్యేక శాఖ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే సంచార జాతులకు 5000 కోట్లతో సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ఆ యొక్క నిధులను సంచార జాతులు ఉపయోగించుకునే విధంగా చట్టం చేయాలన్నారు. నేడు ఆర్థికంగా సామాజికంగా భౌతికంగా,విద్యా, ఉద్యోగ ఉపాధి ఆరోగ్య అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న సంచార జాతులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాగే రాజకీయంగా వారికి నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి వచ్చే స్థానిక గ్రామ పంచాయతీ,జడ్పిటిసి, సహకార ఎన్నికల్లో ఎటువంటి రుసుము లేకుండా పోటీ చేసే అవకాశం కల్పించాలని అలాగే విద్యా ఉద్యోగంలో 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రమైన భువనగిరిలో సంక్షేమ భవనం సంచార జాతుల కు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు ఘన సన్మానం




మిర్యాలగూడ డిసెంబర్ 22 (నిజం న్యూస్) హైదరాబాద్: ఈరోజు హయత్ నగర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి గణిత ప్రతిభ పరీక్ష 2024లో, ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ గి. రమేష్ బాబు, ఎమ్మెల్సీ కూర రఘోత్తమ రెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామి రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణకాంత్ నాయక్ గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేందుకు, పాఠశాల అభివృద్ధి కోసం సహకరించడం ద్వారా మాత్రమే తమ వృత్తిధర్మం నెరవేరుతుందని, విధి నిర్వహణకు మించి దేశ సేవలు అవసరం” అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీ.ఎం.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, నల్గొండ జిల్లా అధ్యక్షులు అద్దంకి సునీల్, కొరివి కృష్ణ, శ్రీశైలం, శ్రీపతి రావు, అమరేందర్, నాగరాజు, బాలాజీ తదితరులు పాల్గొని అభినందించారు.

# మాజీ ఎమ్మెల్యే గొంగిడీ సునీత మహేందర్ రెడ్డి ల చేతుల మీదుగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



ఆలేరు డిసెంబర్ 22 (నిజం చెపుతాం) శ్రీ శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే గొంగిడీ సునీత మహేందర్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ ధర్మశాత్త అయ్యప్ప స్వామి వారి పంబా ఆరట్టు శోభా యాత్రను గొంగిడి మహేందర్ రెడ్డి శ్రీ శ్రీ శ్రీ కనక దుర్గా మత ఆలయం నుండి అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామిని ఊరేగింపుగా అయ్యప్ప దేవాలయం దరికి చేరుకున్నారు.ఈ కార్యక్రమాన్ని బ్రహ్మ శ్రీ పాలెం మనోహర్ శర్మ చండీ ఉపాసకులు ఆచార్యత్వంలో అయ్యప్ప స్వామి వారికి అలంకరణ అనంతరం మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజను నిర్వహించారు.అనంతరం అయ్యప్ప స్వామి భక్తులు అందరికీ స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ మహా పడి పూజ కార్యక్రమానికి భక్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని భక్తు శ్రద్దలతో పూజలు నిర్వహించారు.

# వెంకటేష్ గౌడ్ కు ఘన నివాళి



యాదగిరిగుట్ట,డిసెంబర్22(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం సాధువెల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దివంగత డొంకెన వెంకటేష్ గౌడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం నేతలు ప్రథమ వర్ధంతి సభ వేదిక పైకి చేరుకొని వెంకటేష్ గౌడ్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాదువెల్లి తాజా మాజీ ఎంపీటీసీ ఎడ్ల రామ్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,నాయకులు సుంకే ప్రసాద్,డొంకెన బాలరాజు గౌడ్,గణేష్ గౌడ్,జర్నలిస్ట్ మీస వెంకటేశం,మాజీ సర్పంచ్ ఉప్పు శ్రీరాములు,పాండు గౌడ్,మహేందర్ గౌడ్, మీస వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీ.వీ రావుకు ఘన నివాళి..



వలిగొండ డిసెంబర్ 22 (నిజం చెపుతాం) మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పీవీ రావు 19వ వర్ధంతి సందర్భంగా ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పేరుమాండ్ల యాదగిరి, సీనియర్ నాయకులు మామిండ్ల రత్నయ్య, రాపోలు పవన్ కుమార్, కట్ట దానయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాక (వెంకటస్వామి) వర్ధంతి కార్యక్రమం

నిజం చెపుతాం. రామగుండం డిసెంబర్ 22.దివంగత నేత మాజి కేంద్ర మంత్రి వర్యులు స్వర్గీయ( కాక ) వెంకటస్వామి10వ, వర్ధంతి సందర్భంగా, గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో... కాక విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా నగర మేయర్ బంగి అనిల్ కుమార్ మరియు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, హాజరై కాకా సేవలను కొనియాడారు.కాక వెంకటస్వామి,ఈ ప్రాంతానికి చేసిన సేవలను తెలియజేస్తూ.. సింగరేణి కార్మికులకు ఎనలేని సేవలు చేశారని, వారికి పెన్షన్స్ స్కీం అమలు చేయడంలో కీలకపాత్ర కాక పోషించాలని, సింగరేణి ఆర్థిక నష్టాల్లో ఉన్నప్పుడు కార్మికులకు ఎలాంటి నష్టం జరగకుండా, బి ఎఫ్ ఐ ఆర్ నుండి కాపాడిన ఘనత కాక వెంకటస్వామి దేనని గుర్తు చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీగా, కేంద్ర మంత్రిగా, సుదీర్ఘంగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని, అంతేకాకుండా ఆర్ ఎఫ్ సి ఎల్ పునరుద్ధరణకు కేంద్రంతో మాట్లాడి, పదివేల కోట్లకు పైగా ఋణాన్ని మాఫీ చేపించిన ఘనత,వారి కుమారుడైన వివేక్ గారిదేనని,కాక వెంకట స్వామి,మనవడు గడ్డం వంశి పెద్దపల్లి పార్లమెంటు సభ్యునిగా,కాక అడుగుజాడల్లో నడుస్తూ.. ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని, కొనియాడారు. వారి



యొక్క త్యాగాలను, సేవలను ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుర్తెరిగి, కాక అడుగుజాడల్లో నడవాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో,పి మల్లికార్జున్,ది టి బాలరాజు, కార్పొరేటర్లు ముస్తఫా, అడ్డాల స్వరూప, రామస్వామి,దుబాసి మల్లేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,నాయిని ఓదెలు,యాదవ్, కొప్పుల శంకర్, గట్ల



రమేష్,యుగంధర్, వెంకటరమణ, యాకూబ్,అనుమ సత్యనారాయణ,అల్లి శంకర్,అనుమాస శ్రీనివాస్, వెంకటరమణ, శ్రీనివాసరెడ్డి,రాచకొండ కోటేశ్వర్లు,నర్సింగ్, మోహిద్ సన్నీ,ఇండ్ల ఓదెలు,లక్ష్మయ్య, విజయ్,మధు,రఫీక్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిసాన్ సేవారత్న అవార్డు అందుకున్న మాజీ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి



వలిగొండ డిసెంబర్ 22 (నిజం చెపుతాం) యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ విజ్ఞాన ప్రతిష్ఠన్ జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సులో వలిగొండ మండల మాజీ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డికిరాష్ట్ర సినిమా ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య చేతుల మీదుగా ఆదివారం కిసాన్ సేవరత్న అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మోత్కుపల్లి నరసింహులు రాష్ట్ర నాయకురాలు కల్వ సుజాత గాంధీ గ్లోబల్ ఫ్యామిలీసభ్యులు కోదండరాం, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాజేందర్ రెడ్డి, పానుమట్టి పావని, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్లవెంకటేశంగౌడ్, వాకిటి రాంరెడ్డి వేణు రెడ్డి, భవాని రెడ్డి, యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్ని శాఖల అధికారులతో పాటు జిల్లాల నుండి మరియు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో రైతులు రైతు కుటుంబ సభ్యులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ వేషధారణీ లో చిన్నారులు అలరించారు. సేంద్రియము స్టాల్స్ ఏర్పాటు చేసినారు. సదస్సులో పాల్గొన్న రైతులకు గాంధీ గ్లోబల్ సభ్యులు ఘనంగా సన్మానం చేసినారు.

## స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్స్ కి సొంత భవనాలు నిర్మించాలి అద్దె భవనాలను రద్దు చెయ్యాలి

### - వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం - ఎంఎస్ఎఫ్ అనిల్ కుమార్

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 22: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ అంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తా రోకో నిర్వహించడం జరిగింది. జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్సి ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ బహుజన వర్గాల విద్యార్థులు ఉంటున్నటువంటి హాస్టల్స్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందడం లేదని, తక్షణమే నాణ్యమైన భోజనాన్ని అందించాలని మరియు ఎస్సీ హాస్టల్ కి బీసీ హాస్టల్ కి ఎస్టీ హాస్టల్ కి ఎస్సీ గర్ల్స్ హాస్టల్ కి సొంత భవనాలు నిర్మించాలని, అద్దె భవనాలను తక్షణమే రద్దు చేయాలని విద్యార్థులు అద్దె భవనాల్లో ఇరుకు గదుల్లో ఎలాంటి సదుపాయాలు లేకుండా స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టళ్లను నడుపుతున్నారని, తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించి



విద్యార్థులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఉండి విద్యార్థులకు న్యాయం చేయాలని, జిల్లాలో ఉన్న విద్యా రంగానికి నియమించబడ్డ అధికారులు వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించే విధంగా బాధ్యత తీసుకోవాలని, జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహిస్తూ విద్యార్థుల పక్షాన నిలబడి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఆవేదన వ్యక్తం చేస్తూ, మీడియా సమక్షంలో మాట్లాడిన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా ఇన్చార్జ్ అంబాల అనిల్ కుమార్ మాదిగ మాట్లాడుతూ సమస్యలకు పరిష్కార మార్గం చూపకపోతే రాబోయే రోజుల్లో, జిల్లాలో ఉన్న విద్యార్థులమంతా ఏకమై మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఏకం చేసి విద్యారంగ సమస్యలు పరిష్కరించే దాకా పోరాటాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహాజన స్టూడెంట్ యూనియన్ బీసీ హాస్టల్ అధ్యక్షులు బండి మహేష్, మహాజన స్టూడెంట్ యూనియన్ బీసీ హాస్టల్ ఉపాధ్యక్షులు జాదవ్ దీపక్, ఎమ్ఎస్ యు కార్యదర్శి పెద్దపెల్లి విష్ణు, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కార్యదర్శి రత్నం రాజకుమార్, ఎమ్ఎస్ఎఫ్ నాయకులు బీసీ హాస్టల్ విద్యార్థులు ఎస్సీ హాస్టల్ విద్యార్థులు ఎస్టీ హాస్టల్ విద్యార్థులు జన్ను సాయి చరణ్, పరుష విష్ణువర్ధన్, అన్నెబోయిన వేణు, తీగల రుత్విక్, మద్ది వంశీ, బోళ్ల సుధాకర్, యాతకారుల బన్నీ, నల్ల బోయిన చరణ్ తేజ, సుంకర జస్వంత్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గం అసెంబ్లీసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా జిల్లా శంకర్

### - కో కో ఆర్డినేటర్ గా టేకుమట్ల నగేష్

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 22,నిజంచెపుతాం):మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నూతనంగా జిల్లా శంకర్ కో కోఆర్డినేటర్గా నగేష్ ఎన్నిక అయ్యారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కోఆర్డినేటర్ చిన్నోజు రవికుమార్,చండూరు మండల కోఆర్డినేటర్ రాహుల్, మునుగోడు మండల కోఆర్డినేటర్ చింటు,నాంపల్లి మండల కోఆర్డినేటర్ సైదయ్య,సంస్థాన్ నారాయణపురం కోఆర్డినేటర్ గణేష్,చౌటుప్పల్ మండల కోఆర్డినేటర్ జగన్,వెంకట్ నారీ,వడ్డే విజేయ్,ఇరిగి తిరుమాల్,తిరుమణి గణేష్,జిల్లా శివ,ఆకారపు శివ,కళ్యాణ్,గణేష్,తదితరులు,పాల్గొన్నారు.



## స్పెషల్ సమ్మరీ రివిజన్ 20- 25 పై సమీక్ష సమావేశం

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి ఎలెక్టల్ రోల్ అబ్జర్వర్, బాల మాయాదేవి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22,( నిజం న్యూస్)ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అండ్ డిస్టిక్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, తో కలిసి ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాలమాయాదేవి,స్పెషల్ సమ్మరీ రివిజన్ 20 -25, పై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు, పెండింగ్లో ఉన్న ఫామ్ 6,7,8, లను వెంటనేపరిష్కరించాలని, దివ్యాంగ ఓటర్లను, గుర్తించాలని, షెడ్యూల్ ప్రకారం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని, వారి యొక్క సలహాలు, సూచనలు ఎన్నికల కమిషన్కు పంపాలన్నారు, నాణ్యమైన ఓటరు ఏపిక్ కార్డులను ప్రింట్ చేసి పంపిణీ చేయాలన్నారు, ఓటర్ అవగాహన పై స్వీప్ ఆక్టివిటీస్, స్టార్ క్యాంపైనర్స్ ద్వారా డిగ్రీ కాలేజెస్, ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడికల్ కాలేజ్ అన్ని విద్యాసంస్థలలో కార్యక్రమాలు



నిర్వహించి ఓటరు నమోదు ఓటు హక్కు పై అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు,అన్ని పోలింగ్ కేంద్రాలలో , దివ్యాంగుల కోసం ర్యాంప్స్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, మరుగుదొడ్ల, విద్యుత్ సరఫరా సౌకర్యం, అన్ని మౌలిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కు సంబంధించి షెడ్యూలు ప్రకారం పక్కాగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ కు వివరించారు,అనంతరం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని పిల్లలకు అందించాలని సూచించారు, వసతి గృహంలోని డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, స్టడీ రూమ్, పరిసర ప్రాంతాలను పరిశీలించారు,పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలని 100% ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు,వసతి గృహంలో సానిటేషన్ పక్కగా నిర్వహించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా సరిచూసుకోవాలని, పిల్లల యొక్క మానసిక, విద్య, వైద్య స్థితిగతులను ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలని, అన్నారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీర బ్రహ్మాచారి, తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీఓలు గణేష్, కృష్ణవేణి, స్వీప్ నోడల్ అధికారి మధుసూదన రాజు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, సంబంధిత అధికారులు తహసీల్దారులు ఎలక్షన్ సూపర్డెంట్ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ను పరామర్శించిన, రామగుండం ఎమ్మెల్యే



నిజం చెపుతాం.రామగుండం డిసెంబర్ 22.హైదరాబాద్ లో ఏఐజి హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న,రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్, ఆపరేషన్ విజయవంతం అయినా సందర్భంగా, హాస్పటల్ వెళ్లి పరామర్శించి,ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నా,పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రామగుండం శాసనసభ్యులు,ఎమ్. ఎస్ రాజ్ ఠాకూర్.వీరి వెంట 10వ,డివిజన్ అధ్యక్షులు ఎమ్. రమేశ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్, తదితరులున్నారు.



## అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేసిన శివ ప్రసాద్ దంపతులు...

### - స్వామియే శరణం అయ్యప్ప' అంటూ భజన కార్యక్రమాలు చేసిన గురు స్వాములు మహేష్, కందికొండ శ్రీను, లికాలువల రంజిత్

నర్సంపేట టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 22(నిజం న్యూస్ నర్సంపేట పట్టణంలోని మల్లంపెల్లి రోడ్ లో గల శివ ప్రసాద్ నివాసం లో ఆదివారం అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా స్వామి వారికి పట పూజ చేసి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి అయ్యప్ప స్వాములకు స్వయంగా వడ్డించారు.స్వామియే శరణం అయ్యప్ప' అంటూ భజన కార్యక్రమాలు చేసిన గురు స్వాములు మహేష్, కందికొండ శ్రీను, కాలువల రంజిత్ దేశం మారుమ్రోగుతోంది. ఏటేటా అయ్యప్ప దీక్షాదారుల సంఖ్య పెరుగుతూ.. కార్తీక మాసారంభంలో జోరందుకున్నాయి. శీతల స్నానం తొలి నియమం, భూతల శయనం మలి నియమం' అంటూ భక్తులు అచంచల భక్తితో... అత్యంత కఠినమైన నియమనిష్ఠలతో దైవంపై సంపూర్ణ విశ్వాసంతో ఈ దీక్షను చేపడుతున్నారు. మణికంఠుడు భక్తుల పాలిట కల్పతరువుగా కోరిన కోర్కెలు తీరుస్తూనే ఉన్నాడు. దానికి ఏటేటా పెరుగుతున్న కన్నెస్వాములే ప్రత్యక్ష నిదర్శనం....అయ్యప్ప దీక్ష మతసామరస్యానికి ప్రతీక. కులం, మతం, చిన్న, పెద్దా తేడా లేకుం డా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడ మే దీక్ష పరమార్థం. దీని ద్వారా ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా దురలవాట్లకు దూరమై, సంపూర్ణ ఆరోగ్యం, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలవడుతుంది. కేరళ రాష్ట్రంలో ప్రారంభమైన అయ్యప్ప దీక్ష నేడు దక్షిణ భారతదేశమంతటా విస్తరించింది. అన్ని ప్రాంతాల కంటే మన రాష్ట్రంలోనే అయ్యప్ప దీక్ష తీసుకున్న వారు కఠిన నియమాలు ఆచ రిస్తూ దీక్షా కాలాన్ని పరిపూర్ణం గావిస్తారనే మంచి పేరుంది.ఏటేటా అయ్యప్ప దీక్ష తీసు కునే స్వాముల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఈ దీక్షలు సాధారణంగా కార్తీక మాసంతో ప్రా రంభమై మకర సంక్రాంతి పర్వదినం వరకు కొనసాగుతాయి. అయ్యప్ప దీక్షా పరులు నలు పు/ కాషాయం రంగుల్లో దుస్తులు ధరించి 41 రోజుల పాటు కఠిన నియమ నిష్ఠలతో ఉద యం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు నిర్విహస్తూ తరిస్తున్నారు. దీక్ష తీసుకున్న స్వా ములు ప్రతి ఒక్కరిని దేవుడి ప్రతి రూపంగా భావిస్తూ ' ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప' నామాన్ని జపిస్తుంటారు. దీక్ష వల్ల మనఃశ్శాం తి, క్రమశిక్షణ ధార్మిక భావాలు





పెంపొందుతాయని గురుస్వాములు ఐన మహేష్, కందికొండ శ్రీను, కాలువల రంజిత్ అయ్యప్ప మాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను భర్తరాఫ్ చేయాలని

## - ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాటు బాలు నాయక్



తొర్రూరు డిసెంబర్ 22 ( నిజం చెప్పుతాం)మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాటోత్ బాలు నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత. ప్రపంచ మేధావి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను పదవిలో నుంచి తొలగించాలని బాలు నాయక్ డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత పై వీలాంటి సిగ్గు మారిన వాక్యాలు చేయడం ఆయన దివాలాపూర్తనానికి నిదర్శనమని ఆయన అభివర్ణించారు. పార్లమెంట్లో కూడా రాజ్యాంగాన్ని విస్మరించి . రాజ్యాంగానే ప్రమాదంలో పడేసే విధంగా మాట్లాడుతూ యావత్ దళిత బహుజన ప్రజల ఆత్మగౌరాన్ని దెబ్బ కొట్టే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు రాబోయే రోజుల్లో బహుజన ప్రజలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు తమ ఓట్ల ద్వారా తగిన సమయంలో బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు ఈ విషయంపై వివిధ పార్టీలు తమ అభిప్రాయాలను స్పష్టం చేయాలని జాటోత్ బాలు నాయక్ డిమాండ్ చేశారు.

# గత 17 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు..

## - అయినా పట్టించుకోని ప్రభుత్వం.
## - తమను రెగ్యులర్ చేయాలనీ సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన కోరిక.
## - ప్రభుత్వం స్పందించే వరకు మా నిరవధిక సమ్మె కొనసాగుతుంది.
## - మా సమ్మెకు మద్దతు తెలుపుతున్న పలు సంఘాలు, ప్రజలు.
## మహంకాళి వీరన్న. సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22,( నిజం న్యూస్).సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 17 రోజులుగా సమ్మె చేస్తున్నటువంటి క్రమంలో మానుకోట జిల్లాలో సమగ్ర శిక్ష ఉద్యోగులకి సంఘీభావం ప్రకటించిన గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు వారు మాట్లాడుతూ, విద్యా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకి న్యాయం జరిగేలాగా రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకుంటారు. అతి త్వరలోనే మీ కుటుంబాల్లో వెలుగులు నింపే ప్రయత్నం జరుగుతుందని ఉద్యోగుల్లో ఆశ్చర్య నింపారు. గత ప్రభుత్వాలు మిమ్మల్ని పట్టించుకోలేదు. ఇప్పుడున్నటువంటి మంచి మనసున్న నాయకుడు మన తెలంగాణ ముఖ్యమంత్రి మీ కష్టసుఖాలు తెలిసినటువంటి నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీ సమస్యపై చర్చిస్తూనే ఉన్నారు. అతి త్వరలోనే మీకు తీపి కబురు అందుతుందని తెలియజేశారు. ఈ సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ మొదటగా విద్యాశాఖలో విలీనం చేయాలని ఒక సూచనని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించినట్లు హర్షవర్ధన్ తెలియజేశారు అదేవిధంగా ఈ రాష్ట్రంలో ఒక్క సంవత్సర కాలంలోనే అందరి సమస్యలను తీరుస్తున్నటువంటి ముఖ్యమంత్రి మీ సమస్యను కూడా అతి త్వరలోనే తీరుస్తారని నాకు నమ్మకం ఉంది కచ్చితంగా మీ న్యాయం జరుగుతుంది అని హర్షవర్ధన్ రెడ్డి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల మానుకోట జిల్లా సంఘం జిల్లా అధ్యక్షులు రాష్ట్ర నాయకులు ఖాదర్, భాస్కర్ రావు, ప్రభాకర్, అనిల్, రాజశ్రీ, నవీన్ ఉదయ్ రమేష్ జిల్లాలోని 16 కేజీబీవీల స్పెషల్ ఆఫీసర్లు మరియు టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ వివిధ మండలాల సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

# ట్రాన్స్కోలో ఉద్యోగాలు ఇప్పిస్తామని కోటి 76 లక్షల మోసం

## - ఫేక్ అపాయింట్మెంట్ లెటర్స్ ఇచ్చిన నిందితులు.
## - గత రెండు సంవత్సరాల నుండి తప్పించుకు తిరుగుతున్న నిందితులు.
## - వీరిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచిన పోలీసులు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22,( నిజ%శీ% న్యూస్)గత రెండు సంవత్సరాల నుండి పోలీస్ వారికి దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్న అటువంటి నిందితులు, తెలంగాణ ట్రాన్స్కో డిపార్ట్మెంట్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి బాధితులను మబ్యపెట్టి వారినుండి నుండి ఒక కోటి 76 లక్షలు వసూలు చేసి, ఫేక్ అపాయింట్మెంట్ లెటర్స్ ఇచ్చిన నిందితులు 1) ఇరుకులపాటి నాగేశ్వర రావు, సన్ ఆఫ్ నారయ్య, వయస్సు: 47 సం. లు, కులం: కమ్మ, వృత్తి: ప్రైవేట్ లెక్చరర్, ఆర్/ ఓ చైతన్య నగర్, ఖమ్మం ఆర్వో, మొగిలిచెర్ల గ్రామం, కురవి మండలం , 2) మండల సహోదర్ రెడ్డి సన్నాఫ్ రాజీ రెడ్డి, వయస్సు: 32 సం. లు, కులం: రెడ్డి, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, ఆర్వో హౌస్ నెంబర్, 3-1-1/3, రామాంతపూర్, మేడ్చల్, హైదరాబాద్,నాది ఆర్/ ఓ పత్తిపాక, శాయంపేట మండలం, హన్మకొండ జిల్లా లను చీటింగ్ లో అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచడం జరిగింది. వీరు మహబూబబాద్ జిల్లాలోని ఐదు కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నారు. ఇట్టి కేసు విచారణలో ఉందని ఇందులో ఉన్నటువంటి మిగిలిన నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామని సిఐ తెలిపారు. ఇట్టి కేసులో ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య ని, పట్టణ సీఐ దేవేందర్ ని, ఎస్సైలు దీపిక, విజయ్ ని మరియుకానిస్టేబుళ్లు సుదీర్, గణపతి గార్లను మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకేన్ ప్రత్యేకంగా అభినందించినారు.

# చదువు ఒక్కటే జ్ఞానాన్ని అందిస్తుంది....



నిజం చెపుతాం.రామగుండం డిసెంబర్ 22.ఇంటింటికి అంబేద్కర్ లు పుట్టాలి, పూలే,అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలిచదువు ఒక్కటే జ్ఞానాన్ని అందిస్తుందని దళిత అణగారిన వర్గాలు బాబాసాహెబ్ అంబేద్కర్ పూలే లను ఆదర్శంగా తీసుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర నాయకులు కాసిపేట లింగయ్య అన్నారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,బొంకూరి మధు ఆధ్వర్యంలో.. సింగరేణి ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సలహాదారులు పులి, మోహన్ అధ్యక్షతన ఆదివారం నాడు గోదావరిఖని పట్టణంలో పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాసిపేట,లింగయ్య, సిఐటియు కేంద్ర కమిటీ అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి,పూలే అంబేద్కర్ విగ్రహాలకు జ్ఞానమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాజీపేట లింగయ్య మాట్లాడారు. ఇంటింటికి అంబేద్కర్లు పుట్టాలని బాబాసాహెబ్ అంబేద్కర్ పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. దళిత అణగారినవర్గాలకు ఏ కష్టమొచ్చిన అండగా ఉంటానన్నారు.సిఐటియు కేంద్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు,తుమ్మల రాజా రెడ్డి మాట్లాడారు. ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే భారత ప్రజలకు రక్షణ కవచంగా ఉందన్నారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు పాలకులు కుట్ర చేస్తున్నారని వారి కుట్టలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పూలే అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమాల నిర్వహణకు తన వంతు సహకరణ అందిస్తానని హామీ ఇచ్చారు,సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్, సలహాదారులు పులి మోహన్,అధ్యక్షతన జరిగిన పూలే జ్ఞానమాల కార్యక్రమంలో,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు(గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ)బొంకూరి మధు,తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,నాతరి రాయమల్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,జాతీయ కార్యదర్శి,కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శులు మంతెన లింగయ్య ,బత్తుల శంకర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కృష్ణయ్య,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ జిల్లా కో కన్వీనర్లు,శనిగరపు రామస్వామి,ఆకునూరి బాల అంకుష్,దుబాసి బొందయ్య, పెరిక రవి ముల్కల అశోక్, ఎండి నవాబ్,ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి,శనిగరపు చంద్రశేఖర్,నాయకులు పుల్లూరి మహేందర్,డాక్టర్ కొండ్ర,దాస్,మడి పెద్ది రమేష్,బోట్ల పోచయ్య, మూలుకుంట్ల కృష్ణస్వామి, బాదే,వెంకటేష్,శగాదం మల్లేష్, కాసిపేట పోచయ్య ,కొంకటి సిద్ధార్థ, శ్రీదేవి లచ్చయ్య,అల్లి గంటయ్య,గాలి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు,

# ఆవు దూడ మృతి ...గుర్తు తెలియని జంతువు దాడి



వెల్దండ డిసెంబర్ 22( నిజం చెపుతాం) వెల్దండ మండలం చేర్యాకుర్ గ్రామానికి చెందిన దాసరి రమేష్ అనే రైతు ఆదివారం రాత్రి తన వ్యవసాయ పొలం వద్ద దూడను కట్టేసి ఇంటికి వచ్చాడు. తిరిగి సోమవారం ఉదయం వెళ్లి చూడగా మృత్యువాత పడి ఉంది. ఆవు దూడ పై గుర్తుతెలియని అడవి జంతువు దాడి చేసి చంపినట్లు గుర్తించి.. అటవీశాఖ అధికారి లలితకు సమాచారం అందించారు. సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన దూడను పాద ముద్రలను పరిశీలించారు.ఆ ఆవు దూడ విలువ సుమారుగా 25 వేల వరకు ఉంటుందనీ రైతు దాసరి రమేష్ బోరున విలపించారు. వెల్దండ మండలంలోని గ్రామాల రైతులు తమ పొలాల వద్ద ఇనుప కంచెలను ఏర్పాటు చేసుకుని అందులో పశువులను, లేగ దూడలను కట్టేసుకోని రక్షించుకోవాలని మండల అటవీశాఖ అధికారి లలిత ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో నీలం శ్రీను, అల్లే లక్ష్మయ్య, తాండ్ర కొండల్, గోరటి జగన్, గుదే బిరేయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మనుషుల.. మజాకా!?....

## - ఒక్కో ట్రాక్టర్ పై రూ.25 వేల చొప్పున వసూలు
## - రాత్రి జోరుగా ఇసుక మాఫియా
## - నిద్రమత్తులో అధికారులు

నర్సింహులపేట, డిసెంబర్ 22 నిజం చెబుతాంఅధికార పార్టీ నేతల అక్రమాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. ఎమ్మెల్యే మనుషులంటే ఎలా ఉంటది? ఆ రేంజ్‌లోనే వ్యవహారం సాగిస్తున్నారు అధికార పార్టీకి చెందిన నాయకులు. ఇసుక స్మగ్లర్లు ఆకేరు వాగును చెరబడుతున్నారు. ఈ వాగులో ఇసుక తవ్వకాలకు రాత్రి ఎలాంటి అనుమతుల్లేనప్పటికి ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుపుతూ లూటీ చేస్తున్నారు. నర్సింహులపేట మండలంలోని జయపురం, కౌసల్యాదేవిపల్లి, రామన్నగూడెం, కొమ్మలవంచ, బొజ్జన్నపేట గ్రామాల్లో రాత్రి అనధికార ఇసుక ర్యాంపులు కొనసాగుతున్నాయి. రాత్రి పబ్లిక్‌గా ఇసుక తరలిస్తూ లక్షలు దోచుకుంటున్నారు. ఇటీవల మండలంలోని బొజ్జన్నపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీని రాజకీయ కక్షతో ఇసుక ట్రాక్టర్ విషయంలో కేసు నమోదు చేసి జైలుకు పంపించిన అధికారులు, అధికార పార్టీ నాయకులు ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నా స్థానిక అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు మాత్రం ఇసుక తరలిపోతున్నా, కళ్లు మూసుకున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ నేతలు అవినీతి కార్యకలాపాలకు పరాకాష్టగా కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. డోర్నకల్ నియోజకవర్గం ఓ ప్రజాప్రతినిధి, ఆయన అత్యంత సమీప బంధువులు ఇసుక వ్యవహారంలో రెచ్చిపోతున్నారు. ఇప్పటికే మండలంలోని జయపురం, కౌసల్యాదేవిపల్లి, రామన్నగూడెం, కొమ్మలవంచ, బొజ్జన్నపేట గ్రామాల్లో సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. నియోజకవర్గ అధికార పార్టీ నేతే తరలిస్తున్నాడని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

### ఒక్కో ట్రాక్టర్ కు రూ.25 వేలు..

మండలంలోని ఏ వ్యక్తిని మందలించిన ఒక్కో ట్రాక్టర్లు లో ఇసుక నింపేసుకుని విక్రయిస్తున్నట్లు సమాచారం. ఒక్కో ట్రాక్టర్ కు రూ. 25 వేలు చొప్పున వసూలు చేస్తున్నట్లు తెలిసింది. బాడుగ మినహా... ఎవరికీ రూపాయి కూడా చెల్లించకుండా మొత్తం జేబులోకి వేసేసుకుంటున్నారు. ఇక అధికారుల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మేలేమో. జిల్లా కేంద్రానికి సమీపంలోనే ఇంత వ్యవహారం సాగుతున్నా గనులశాఖ, విజిలెన్స్, రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదంటే ఏ స్థాయిలో పర్యవేక్షణ ఉందో అర్థమవుతుంది.

### కీలకం.. ఎమ్మెల్యే మనుషులు...

సామాన్యుడేమో గంపెడు ఇసుక దొరక్క అల్లాడిపోతుంటే కాంగ్రెస్ నేతలు మాత్రం ఆ ఇసుక ఆధారంగానే రూ. లక్షలకు పడగలెత్తుతున్నారు. ఇసుక మాఫియాలో సంబంధిత ఎమ్మెల్యే మనుషులు కీలకంగా చక్రం తిప్పుతున్నారు. తన అనుచరులను అక్కడే ఉంచి, ఇసుక లోడింగ్ కు అవాంతరాలు తలెత్తకుండా పర్యవేక్షణ



చేయిస్తున్నాడట. గుట్టుచప్పుడు కాకుండా ఇసుకను నగరానికి తరలిస్తున్నారు. అది కూడా రాత్రి 6 నుంచి ఉదయం 6 గంటల వరకు ఇసుకను తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే వాగుల్లో ట్రాక్టర్లతో ఇసుక తరలించడం మరో ఎత్తు. రాత్రి వేళల్లో ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తున్నారు. ఎవరైనా అక్రమ రవాణాపై ఫిర్యాదు చేసిన అధికారులు, పోలీసులు చూసీచూడన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక రవాణాపై నిఘా పెంచాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

# లయన్స్ క్లబ్ రక్తదాన శిబిరం

వెల్దండ డిసెంబర్ 22 (నిజం చెపుతాం) వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామంలో మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భం గా ఆమనగల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉదయం 9:00 గంటలకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంప్ చైర్మన్ లయన్ మట్ట మదన్ గౌడ్, క్లబ్ అధ్యక్షుడు లయన్ పసుల లక్ష్మారెడ్డి, లయన్స్ క్లబ్ పిఆర్ఓ లయన్ ఎంఏ పాషా తెలిపారు. కావున యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన ...కాంగ్రెస్ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ మట్ట ల వెంకటయ్య గౌడ్

వెల్దండ డిసెంబర్ 22 (నిజం చెపుతాం ) వెల్దండ మండల కేంద్రానికి చెందిన దశరథంను ఆదివారం మండల కాంగ్రెస్ నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని అతనికి వ్యక్తిగతంగా 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు..ఈ కార్యక్రమంలో ఎండి రషీద్, మాడుగుల శంకరయ్య, తిరుపతిరెడ్డి, పురుషోత్తం, అన్యపు రామస్వామి, పుట్ట యాదయ్య, జంగిలి కొండలు, జంగిలి ఆనంద్, రేవెల్లి రాజు, మట్ట నాగార్జున, డేవిడ్, గోరేటి భరత్, గంగపువ్వు ఆంజనేయులు, ఎండి ఖాదర్, మాడుగుల రమేష్, ఎండి సమీర్, మహేందర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితోనే మోత్కరావుపేట రహదారి కి అనుమతులు




చందుర్తి డిసెంబర్ 22(నిజం న్యూస్): వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతోనే మోత్కరావుపే ట రహదారి నిర్మాణానికి పరిపాలన అనుమతులు వచ్చాయని చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంంటి రామస్వామి అన్నారు. ఆదివారం చందుర్తి మండల ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు మోత్కరావుపేట రహదారి కోసం పనిచేయకపోవడం శోచనీయమన్నారు. ఎన్నికల అప్పుడు లబ్ధి కోసమే మొత్కరావుపేట రోడ్డు అంశాన్ని తెరపైకి తెచ్చి ఓట్లు వేయించుకున్నారని గుర్తు చేశారు, ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాదిలోపే మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ఘనత ఆది శ్రీనివాస్ కే దక్కిందన్నారు. కొంతమంది ఇతర పార్టీ నాయకులు మా చొరవతోనే మోత్కరావుపేట రోడ్డు మంజూరు అయిందని చెప్పుతున్నారని, మరికొందరు సెంట్రల్ లైటింగ్ కోసం ఎమ్మెల్యేను కోరడం జరిగిందని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు, ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గొట్టే ప్రభాకర్ నాయకులు పులి సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# లుగు జాతీయ పురస్కరం తీసుకున్నారు కుమార్

ఇల్లంతకుంట డిసెంబర్ 16(నిజం విజయవాడ జిల్లాలోని బందర్ రోడ్ లోని రాకూరు , గ్రంథాలయంలో తెలుగు కాల రత్నాలు స%శీ%స్కృత సంస్థ,వారి ఆధ్వర్యంలో తెలుగు జాతీయ పురస్కరం తీసుకున్నారు కుమార్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు దీనికిగాను కుమార్ ని పెద్దల సమక్షంలో ప్రభుత్వ అధికారులు ప్రముఖ స్వచ్ఛంద సేవకులు ఘనంగా గజ మాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# సెలవుల్లో పండుగలకు వెళ్లేవారు జాగ్రత్త వహించాలి: ఎస్ఐ రాము



రేవల్లి మండల రిపోర్టర్ (22) నిజం చెబుతాం రాష్ట్రంలో దగ్గరలో రెండు పండుగలు ఉన్నాయి. ఒకటి క్రిస్మస్ పండుగ మరియు ఇంకొకటి సంక్రాంతి పండుగ. కావున ఈ పండుగల వలన స్కూళ్లకు మరియు కాలేజీలకి సెలవులు ఉండటం వలన చాలామంది ఊర్లో ఉన్నవాళ్లు ఇళ్లకు తాళాలు వేసి బంధువుల ఇంటికి వెళ్లడం జరుగుతుంది. అదేవిధంగా చాలామంది పెళ్లిళ్లకు అని ఫంక్షన్లకు అని వేరే అవసరాల వల్ల ఇళ్లకు తాళాలు వేసి వేరే ఊరికి వెళ్లేటప్పుడు వాళ్ళు ఇళ్ల తాళాలు వేసుకొని వెళ్లిపోతున్నారు. కానీ, ఇంటి పక్కల వాళ్ళకి చెప్పకపోవడం పోలీసులకు ఇన్ఫర్మేషన్ ఇవ్వకపోవడం తాళం చేయి అక్కడ పెట్టుకుని పోవడం మరియు విలువైన వస్తువులు మరియు డబ్బులు బ్యాంకులో కాకుండా ఇంట్లో పెట్టుకుని పోవడం వల్ల దొంగతనాలు అవడం మనం చూశాము కావున ఇందులో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి ఇంటికి లాక్ వేసినప్పుడు పక్కింటి వాళ్ళకి చెప్పడం వీలైతే పోలీస్ స్టేషన్లో చెప్పడం మరియు తాళం చెవిలని భద్రంగా ఉంచుకోవడం మరియు విలువైన వస్తువులను మరి డబ్బులను బ్యాంకులో దాచుకోవడం ఇవన్నీ జాగ్రత్తలు పాటించాలని రేవల్లి మండల ఎస్ ఐ రాము ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం..



తల్లాడ డిసెంబర్ 21 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ నందు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ డిఏ అగ్రికల్చర్ ఆఫీసర్ని మర్యాదపూర్వకంగా తెలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ ఎనుముల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ తేల్లూరి చిన్న ఏసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ కన్వీనర్ మంచు కిరణ్ కుమార్ అదేవిధంగా ఈరోజు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ తో పది నిమిషాలు మాట్లాడటం జరిగింది 2013 సుప్రీంకోర్టు ఆదేశాల మేర ప్రతి గవర్నమెంట్ ఆఫీసుల్లో ఇంటర్నల్ కమిటీ వేయాలని చెప్పగా వెంటనే స్పందించి ఇంటర్నల్ కమిటీ పాము చేసిన అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ కి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు అదేవిధంగా ఈ యొక్క కమిటీ వేయటం వల్ల ప్రతి ఆఫీసులలో చట్టాలపై హక్కులపై అవేర్నెస్ మీటింగ్లు పెట్టొచ్చు ప్రజలకు చట్టాల గురించి తెలియజేసే విధంగా కలిగిస్తున్నందుకు గవర్నమెంట్ వారు గుర్తించి ఈ యొక్క కమిటీలో మాకు అవకాశం ఇచ్చినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తూ మీ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్

## వేసవి (దాల్వా) వరి నాట్లు ప్రారంభం



చర్ల డిసెంబర్ 21(నిజంన్యూస్) మండలంలోని మధ్యతరహా తాలి పేరు ప్రాజెక్టు ఎడమ కాలువ కింద చర్ల దుమ్ము గూడెం మండలాలకు ఆరుదల పంటల కుదునూరునుండి నడికోడు వరకు సుమారు 7500 ఎకరాలకు ఆరుదల పంటలకు సాగునీరు విడుదల చేసే దిశగా ప్రాజెక్టు అధికారులు డి ఈ తిరుపతి ఏఈ దామోదర్. శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ మోటార్ల కింద సుమారు 1200 ఎకరాలు వరి సాగు రైతులు సేద్యం చేస్తున్నారు. అయితే దీనిలో ఎక్కువ శాతం. ఆడ. మగ. సిండింటా. బేయర్. కంపెనీ లకు చెందిన సీడ్ వరి సాగు చేసేందుకు రైతులు అన్నద్ధమౌతున్నారు.

## పుచ్చ సీజన్. వచ్చేసిందోయ్...



చర్ల డిశంబర్ 22 (నిజం న్యూస్ ) పుచ్చకాయ ఇష్టపడని వారువుండరు. వేసవి వచ్చిందంటే పుచ్చ కాయలకు గిరాకి పెరుగుతుంది. మండలంలో రైతులు గోదావరి పరివాహక ప్రాంత మైన ఇసుక నేలలో. పుచ్చ సాగు సేద్యం చేస్తున్నారు సారవంతమైన లంకల్లో గోదావరి వరదలకు ఇసుక మేటలు పోయడంతో ఎకరానికి పదివేల రూపాయల కౌలుకు తీసుకొని పుచ్చ సాగు సేద్యం చేస్తున్నారు ఒక ఎకరానికి సుమారు 50వేలు పెట్టుబడులు అవుతున్నాయని రైతులు తెలిపారు ఒక ఎకరానికి దిగుబడి 10 నుండి 15 టన్నుల వరకు దిగుబడి వస్తుందని ఒక టన్ను ధర రూ6 వేల నుండి 7 వేల రూపాయల వరకు పలుకుతోందని రైతులు తెలిపారు. ఒక పుచ్చకాయ 10 నుండి 15. కేజీల వరకుబరువు ఉంది. 2022 వ సంవత్సరంలో ఒక ఎకరాకి 10 టన్నుల నుండి 15 టన్నుల వరకు దిగుబడి రాగా ఈ సంవత్సరం 5. నుండి 8 టన్నుల వరకు దిగుబడి వస్తుందని. ఈ సంవత్సరం వర్షాలు లేకపోవడంతో. పుచ్చ తోటలు దెబ్బతిని దిగుబడులు కూడా తగ్గిపోయి. పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శీతాకాలంలో పుచ్చ చేతికందడంతో ఇదే అదును చూసుకుని దళారులు దండుకుంటున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారులు లారీలపై విజయవాడ.హైదరాబాద్ కలకత్తా బెంగళూరు బొంబాయి ప్రాంతాలకు తరలించి లాభాలు గడిస్తున్నారు. గోదావరి తీర ప్రాంతాలలో రైతులు సుమారు 300 ఎకరాలు పుచ్చ సాగు చేశారు.

## టి.ఆర్.ఎస్(డి) ప్రజా సంకల్ప పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ




భద్రాచలం డిసెంబర్ 22 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:హైదరాబాద్ మల్కాజ్గిరి ఆఫీసులో తెలంగాణ రక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగే ప్రజా సంకల్ప పాదయాత్ర పోస్టర్ను పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ఆవిష్కరించారు.మన నీళ్లు,మన నిధులు,మన నియామకాలతో ఏర్పడిన తెలంగాణ నిరుద్యోగ సమస్యలతో,రైతాంగ సమస్యలతో, విద్యుత్ సమస్యలతో, వ్యవసాయ రంగ సమస్యలతో, సేవా రంగ సమస్యలతో, పారిశ్రామికసమస్యలతోసతమతమవుతున్నదినిరుద్యోగుల సమస్యలను తెలుసుకోవడానికి, రైతాంగ సమస్యలను తెలుసుకోవడానికి.వృద్ధులవికలాంగుల,వితంతువుల, సబ్బండ వర్గాల సమస్యలు తెలుసుకోవడానికి పాదయాత్రను ప్రారంభిస్తున్నాంప్రజా సంకల్ప పాదయాత్ర జనవరి 17,2025న భద్రాచలం రామాలయంలో పూజలతో ప్రారంభమై వచ్చే సంవత్సరం జనవరి 17, 2026న చిలుకూరి బాలాజీ దేవాలయ పూజలతో ముగింపు చేసుకొని అదే రోజు హైదరాబాద్ ఎల్బీనగర్లో భారీ బహిరంగ సభతో ముగుస్తుందిప్రజా సంకల్ప పాదయాత్ర తెలంగాణ 33 జిల్లాలలోని ప్రతి పల్లెను తాకుతూ పట్టణాలలో ప్రవేశించి అన్ని సమస్యలు తెలుసుకునే విధంగా తెలంగాణ మొత్తం 5280 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగుతుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణతెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కంచర్ల మంజుషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గద్దెల లక్ష్మి,వల్లూరి శ్రీలత, పోచబోయిన రేఖ, కొత్తపల్లి శారద, స్టేట్ జనరల్ సెక్రటరీ సింగరాజు శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియా కు కాంగ్రెస్ ప్రభుత్వమే అండ

### - మంత్రి పేరు వాడుకుంటూ పి ఏ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్లు చెప్పుకొని జోరుగా నడుస్తున్న ఇసుక మాఫియా

పాలేరు డిసెంబర్ 22 నిజం చెప్పుతాం న్యూస్ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి,ముజాహిద్ పురం గ్రామానికి ఈ రెండు గ్రామాల నుండి కొనసాగుతున్న ఇసుక, మాఫియాకు, ఇటుపక్క అధికారి వచ్చే నాథుడే లేడు, మంత్రివర్యులు నుండి, ఆర్డర్, మాకు పర్మిషన్ ఇచ్చాడు కాంగ్రెస్ నాయకులు అధికారులపై అటుపక్క ఏ అధికారి వచ్చినా అలా చెప్పుకుంటూ జోరుగా కొనసాగుతున్న మాఫియా, రాత్రి పగలు తేడా లేదు, మా బండ్ల కు ఏ అధికారి వచ్చిన చూసుకుంటూ పోవాలి, లేకపోతే మా రూటే సపరేట్ , మీ వెంట మేము , మా యాంట కాంగ్రెస్ ముఖ్య, జిల్లా మండల నాయకులు, మీకేంటి భయం, ఉదయం 3:30 కు మేలుకొని, సాయంత్రం రాత్రి తేడా లేకుండా కాంగ్రెస్ నాయకులతో కుమ్మక్కై ఇసుక మాఫియా జోరుగా కొనసాగుతుంది, కాకరవాయి ముజాహిద్ పురం గ్రామాల నుండి రోజుకు 40 ట్రిప్పులు 50 ట్రిప్పులు పాలేరు వాగుల నుండి విచ్చలవిడిగా నడుస్తున్న ఏ అధికారి వచ్చే నాధుడే లేక పాయ, రైతుల పొలాల నుంచి దూగాళ్లు తొక్కించుకొని, ఆగం తేర్లు చేస్తున్న వెళ్తుంటారు, అధికారులకు సమాచారం తెలియపరచగా ఆరోజు కర్మ గాని ఇసుక ట్రాక్టర్లు దొరికితే, పలాని రైతు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినాడు, అందువల్ల మేము వచ్చినం, మాకేం అవసరం వద్దానికి, అని వాళ్ళు మాట్లాడుకుంటానంటే ఆ రైతు విని అధికారి ఒక ఉసుక మాఫియా కు సంబంధించిన ఓనర్ తో ఇలా అనటం మంచిది కాదు, చట్టాన్ని కాపాల్సిన వాళ్లే ఇసుక మాఫియా కుమ్మక్కై ఇలా మాట్లాడుకుంటే, న్యాయం ఎక్కడ అన్యాయం ఎక్కడ తిరుమలాయపాలెంలో తెలియని పరిస్థితి నెలకొంది,పోలీసులకు సమాచారం ఇచ్చిన వ్యక్తిపై, గుర్తు తెలియని వ్యక్తులు దాడి, ఇసుక గురించి అధికారులకు సమాచారం ఇచ్చినందుకే అంటున్న వ్యక్తి, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది,



# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెను విరమింప చేయాలి:టిపిటిఎఫ్

భద్రాచలం డిసెంబర్ 22 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గత రెండు వారాల నుండి తమ సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ల కార్యాలయాల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెను విరమింపజేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రామాచారి, జిల్లా కార్యదర్శి బి.రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు వి.సరియా లు ప్రభుత్వాన్ని కోరారు. పాత పాల్వంచ లోని ఐడిఓసి కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించి ఎం.రామాచారి, బి.రమేష్, వి.సరియ లు మాట్లాడుతూ.. రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల మాదిరిగా కేజీబీవీ లలో బోధన బోధనేతర సిబ్బంది విధులు నిర్వహిస్తూ, తక్కువ జీతంతో ఏళ్ల తరబడి పనిచేస్తున్న వీరి శ్రమను గుర్తించి వెంటనే రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని, మండల స్థాయిలో సిఆర్పి ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు మొదలైన ఉద్యోగులు ఎంతోకాలంగా వారి హోదాలతో నిమిత్తం లేకుండా అన్ని పనులు నిర్వహిస్తూ విద్యాశాఖకు వన్నెతెస్తున్నారని, వీరికి కూడా రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న సుప్రీంకోర్టు తీర్పును వర్తింపజేయాలని, పిఆర్సి కమిషనర్ సిఫారసు ప్రకారం కనీస వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయం కల్పించాలని, ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా అన్ని సెలవులను వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. వీరి సమ్మె ఉధృతమై విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నిరసన వ్యక్తం కాకముందే వీరి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై టి పి టి ఎఫ్ చే ప్రచురించబడిన కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.నర్సయ్య బి సుధాకర్ టి.హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ దరఖాస్తుల పై దృష్టి సారించాలి

### - ఎలక్ట్రోల్ అబ్జర్వర్ బాలమాయాదేవి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అండ్ డిస్టిక్ మెజిస్ట్రేట్ జితేష్ వి. పాటిల్ తో కలిసి ఎలక్ట్రోల్ అబ్జర్వర్ శ్రీ బాలమాయాదేవి.స్పెషల్ సమ్మరీ రివిజన్ 20 -25, పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన ఎలక్ట్రోల్ అబ్జర్వర్ బాలమాయదేవి కి పూల మొక్క ఇచ్చి కలెక్టర్ స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఆమెకు జిల్లాలో పోలింగ్ కేంద్రాలు, ఓటర్ ఐడి కార్డుల జారీ, పోలింగ్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లు తదితర అంశాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో షెడ్యూల్డ్ ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు, పెండింగ్లో ఉన్న ఫామ్ 6,7,8, లను వెంటనే పరిష్కరించాలని, దివ్యాంగ ఓటర్లను, గుర్తించాలని, షెడ్యూల్ ప్రకారం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని, వారి యొక్క సలహాలు, సూచనలు ఎన్నికల కమిషన్కు పంపాలన్నారు, నాణ్యమైన ఓటరు ఏపిక్ కార్డులను ప్రింట్ చేసి పంపిణీ చేయాలన్నారు, ఓటర్ అవగాహన పై స్వీప్ ఆక్టివిటీస్, స్టార్ క్యాంపైనర్స్ ద్వారా డిగ్రీ కాలేజెస్, ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడికల్ కాలేజ్ అన్ని విద్యాసంస్థలలో కార్యక్రమాలు నిర్వహించి ఓటరు నమోదు ఓటు హక్కు పై అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు,అన్ని పోలింగ్ కేంద్రాలలో , దివ్యాంగుల కోసం ర్యాంప్స్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, మరుగుదొడ్ల, విద్యుత్ సరఫరా సౌకర్యం, అన్ని మౌలిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య,భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్లు, ఎలక్షన్ సూపర్డెంట్ రంగ ప్రసాద్, మరియు బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నిత్యసాధనతో నైపుణ్యత పెరుగుతుంది...

### -జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ డిసెంబర్ 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ %ഡ% గేమ్స్ అసోసియేషన్ 45వ వార్షికోత్సవ వేడుకలు పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించడం జరిగింది.ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ ప్రసంగిస్తూ.. సానపట్టినకొద్ది పరికరం పదును తేలినట్టు సాధన చేసిన కొద్ది నైపుణ్యత మెరుగవుతుంది కాబట్టి మణుగూరు ఏరియా సింగరేణి కార్మిక క్రీడకారులు నిత్య సాధనతో నైపుణ్యత పెంచుకొని ఈ సంవత్సరం కంటే రానున్న రోజుల్లో రీజనల్, కంపెనీ మరియు కోల్అండియా స్థాయిలో రెట్టింపు బహుమతులు సాధించి మణుగూరు ఏరియా అధిక ఉత్పత్తి లోనే కాదు, క్రీడా రంగం లోనూ అగ్రభాగంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. జనరల్ మేనేజర్ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ... క్రీడాకారుల శిక్షణకు అవసరం అయ్యే అన్నీ రకాల సౌకర్యాలు, సహకారం యాజమాన్యం ద్వారా అందేలా తగు చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. డ్యూటి లోనూ క్రీడలలోనూ కావలసింది ఏకాగ్రత, పట్టుదల, క్రమశిక్షణ, అంకితభావం. వీటిని అనుసరిస్తూ ఉంటే రెండింటి లక్ష్య సాధన ఎంతో సులువు అవుతుంది అలాగే ఆరోగ్య పరిపుష్టి సిద్ధిస్తుంది. ఏరియా సింగరేణి ఉద్యోగ క్రీడకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మేటి క్రీడా కారులుగా గుర్తింపు పొందాలని ఆయన తెలియచేసారు. అనంతరం జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఇతర అధికారులు గుర్తింపు సంఘం నాయకుల మరియు ప్రాతినిధ్య సంఘం నాయకుల చేతుల మీదుగా మణుగూరు ఏరియా గనులు, డిపార్ట్మెంట్ల మధ్య జరిగిన ఏరియా లెవల్ క్రీడా మరియు సాంస్కృతిక పోటీలలో విజేతలైన కార్మికులకు బహుమతుల ప్రదానం జరిగింది. ఈ వేడుకలో ఎస్ ఓ టు జి ఎం డి క్యామ్ సుందర్ ఏజిఎం (సివిల్) డి వెంకటేశ్వర్లు, డిజిఎం(పర్సనల్) %ഡ% చీఫ్ కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ ఎస్ రమేశ్ ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్ ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు డబ్ల్యూ బి ఎస్ అండ్ కార్యదర్శి %ഡ% డివై.పిఎం పి.బి. అవినాష్ సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ గుర్తింపు సంఘం నాయకులు మేకల ఈశ్వర్, స్పోర్ట్స్ సుపర్వైసర్ జాన్ వెస్లీ, స్పోర్ట్స్ కోర్డినేటర్ ఆర్ శ్రీనివాస్, మరియు ఏరియా క్రీడా కారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# రాష్ట్ర అభివృద్ధికి వెన్నుముక సింగరేణి...

### - కార్మికులు, అధికారులు, సిబ్బందికి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
### - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి కాలరీస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తూ, రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి వెన్నెముకగా నిలుస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. తెలంగాణలోని ఆరు జిల్లాల్లో లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా జీవనాధారంగా ఉన్న సింగరేణిని కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం చేయకుండా ఇతర రంగాలలోకి కూడా ప్రవేశించి మరింత విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితమవాలని ఆయన కోరారు.





